మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :128 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 04-10-2024 పేజీలు :4 వెల : 2రూ


## రైల్వే ఉద్యోగులకు, రైతులకు ముందే వచ్చిన దీపావళి..

# బంపర్ ఆఫర్ ప్రకటించిన మోదీ సర్కార్

**నమస్తే హైదరాబాద్ :** పండుగ సీజన్‌లో భారతీయ రైల్వే ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభవార్త ప్రకటించారు. మోదీ నేతృత్వంలోని %బీజాూ% సర్కార్ పెద్ద బహుమతిని అందించింది. గురువారం (అక్టోబర్ 3) జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో రైల్వే ఉద్యోగులకు బోనస్ ఆమోదించింది. సాయంత్రం జరిగిన కేబినెట్ బ్రీఫింగ్‌లో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ సమాచారాన్ని అందించారు.రైల్వే ఉద్యోగులకు భారీ బోనస్

కేబినెట్ బ్రీఫింగ్ సందర్భంగా, రైల్వే ఉద్యోగులకు బోనస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెప్పారు. ఇందుకు మొత్తం 2,029 కోట్ల రూపాయల బోనస్ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఇది మొత్తం 78 రోజుల బోనస్ అవుతుంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో మొత్తం 11,72,240 మంది ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. ప్రస్తుతం రైల్వేలో 58,642 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.రైతులకు శుభవార్త

రైల్వే ఉద్యోగులతో పాటు రైతుల కోసం కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల ఆదాయం పెంపు, ఆహార భద్రత దృష్ట్యా మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి రాష్ట్ర కృషి వికాస్ యోజన, కృషి ఉన్నతి యోజనలకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకు రూ.1,01,321 కోట్లు ఖర్చు అవుతుంది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (%=ఖవ్%) 2007-08 నుండి వ్యవసాయ రంగంలో 4% వార్షిక వృద్ధిని సాధించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వ



వ్యవసాయ మంత్రిత్వ శాఖ, వ్యవసాయం, సహకార శాఖ (%ణూజ%) క్రింద ప్రారంభించింది.

ఎడిబుల్ ఆయిల్స్‌పై జాతీయ మిషన్ ఏర్పాటు

రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు, ఈ రెండు పథకాలు కూడా తక్కువ ఆదాయం, మధ్య ఆదాయ ప్రజలకు ఆహార భద్రత ప్రయోజనాలను అందిస్తాయి. దీనితో పాటు, ఎడిబుల్ ఆయిల్స్‌పై జాతీయ మిషన్‌కు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకోసం ప్రభుత్వం రూ. 10,103 కోట్లు వెచ్చించనుంది. అలాగే, రూ. 63,246 కోట్ల వ్యయంతో చెన్నై మెట్రో ఫేజ్-2కి కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కాదు, మరాఠీ, పాళీ, ప్రాకృతం, అస్సామీ, బెంగాలీతో సహా మరో 5 భాషలకు ప్రభుత్వం శాస్త్రీయ భాష హోదాను ఇచ్చింది. తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా భాషలు ఇప్పటికే ఈ విభాగంలో ఉన్నాయి.

## కొండా సురేఖపై పరువునష్టం దావా వేసిన నాగార్జున..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై కోర్టుకెళ్లారు అక్కినేని నాగార్జున. ఈ మేరకు నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. తన కుటుంబ పరువుకు భంగం కలిగించారని.. తన కుటుంబ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆమె వ్యాఖ్యలు చేశారంటూ పిటిషన్ దాఖలు చేశారు. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయించారు.టాలీవుడ్ అగ్ర హీరో అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, నాగచైతన్య, సమంత వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొండ సురేఖపై టాలీవుడ్ సినీ ప్రముఖులు మండిపడుతున్నారు. తమ రాజకీయాల కోసం సినీ తారలపై నిరాధారమైన ఆరోపణలు చేయడం మానేయ్యాలంటూ సోషల్ మీడియా వేదికగా సీరియస్ అవుతున్నారు. ఈ క్రమంలోనే నాంపల్లి కోర్టును ఆశ్రయించారు నాగార్జున.తెలంగాణ మంత్రి కొండా సురేఖ తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారంటూ నాంపల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ.

2లో

## భూ నిర్వాసితులకు

# న్యాయం చేయాలి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌బీ ఓ ఆర్‌ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా


2లో

## తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ దసరా కానుక..



**నమస్తే హైదరాబాద్ :** దసరా పండుగ వేళ.. తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపికబురు వినిపించింది. రాష్ట్ర ప్రజలు ఎప్పుడెప్పుడా అని.. ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీపై కీలక అప్డేట్ ఇచ్చింది ప్రభుత్వం. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ గురించి కీలక అప్డేట్ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూంలను అర్హులకు ఈ దసరా కానుకగా అందించబోతున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.తాము అధికారంలోకి వచ్చాక ఎలాంటి బేషజాలకు పోకుండా గత ప్రభుత్వం అసంపూర్ణంగా వదిలేసిన అనేక ఇండ్లను తొమ్మిది నెలల్లోనే పూర్తి చేశామని పొంగులేటి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పూర్తయిన ఇండ్లను రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని నిరుపేదలకు ఈ దసరా పండుగ కానుకగా అందించబోతున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ప్రకటించారు.అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. ఎన్ని అభియోగాలు మోపినా పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వానికి ముఖ్యమని పొంగులేటి స్పష్టం చేశారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని ఆర్భాటంగా చెప్పి సుమారు లక్షా 33 వేల ఇండ్లకు టెండర్లు పిలిచారన్నారు. వాటిలో కేవలం 65 నుంచి 66 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసి మిగతా వాటిని గాలికి వదిలేశారని విమర్శించారు.

## కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.


## సంక్షేమ పథకాల అమలుకు డిజిటల్ కార్డులు అవసరం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్:(జీడిమెట్ల): సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో నేటినుంచి డిజిటల్ కార్డుల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను ముఖ్యమంత్రి ప్రారంభించారు. 119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. పైలట్ ప్రాజెక్టు కింద మొత్తం 238 గ్రామాలు, డివిజన్లు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈనెల 7 వరకు కుటుంబాల హెల్త్ ప్రొఫైల్‌ను అధికారులు రికార్డు చేస్తారని ముఖ్యమంత్రి అన్నారు. పర్యవేక్షణ కోసం స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. సేకరించిన వివరాల ఆధారంగా డిజిటల్ కార్డులు జారీ ప్రక్రియ ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం

2లో

## సద్గురు ఇషా ఫౌండేషన్ కేసులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ..!



**నమస్తే హైదరాబాద్ :** ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు భారత అత్యున్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. ఇషా ఫౌండేషన్‌పై పోలీసుల విచారణపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ కేసు విచారణ అక్టోబర్ 18న జరగనుంది. తమపై నమోదైన అన్ని క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించిన మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులపై ఇషా ఫౌండేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

2లో

# కొండా సురేఖపై పరువునష్టం దావా వేసిన నాగార్జున..

"ఏం జరిగిందో దాని గురించి, నేటి రాజకీయాలు, రాజకీయ నాయకులు, వారి ప్రవర్తనపై నా ఆలోచనలు, భావాలను మంచి భాషలో వ్యక్తీకరించేందుకు కష్టపడుతున్నాను. కొందరు రాజకీయ నాయకులకు నేను ఒకటి గుర్తు చేయాలని అనుకుంటున్నాను. మనల్ని చూసుకునేందుకు మాత్రమే వారికి ఓటు వేస్తున్నాం. మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల గురించి మాట్లాడాటానికి, ఉద్యోగాలు, శ్రేయస్సును తీసుకురావడానికి, ఆరోగ్యం, విద్య, సౌకర్యాలను మెరుగుపరచడం మొదలైన వాటి కోసం ఓట్లు వేస్తున్నాం. కానీ ఇలాంటి మాటల కోసం కాదు. ఇక ఈ దిగజారుడు రాజకీయాలు చాలు" అంటూ ట్వీట్ చేశారు.

# భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులంతా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య , మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

# సంక్షేమ పథకాల అమలుకు డిజిటల్ కార్డులు అవసరం

ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్, కలెక్టర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 ప్రాంతాల్లో డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# సద్గురు ఇషా ఫౌండేషన్ కేసులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ..!

దీనిపై విచారణ జరిపిన భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్టే ఆర్డర్‌ను జారీ చేసింది.ఇషా ఫౌండేషన్‌పై రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్ కామరాజ్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. కోయంబత్తూరులోని ఈశా యోగా కేంద్రంలో తన ఇద్దరు కుమార్తెలు గీత (42), లత (39)లకు ఆశ్రమం ద్వారా బ్రెయిన్ వాష్ చేశారని పిటిషనర్ ఫిర్యాదు చేశారు. అయితే అక్కాచెల్లెళ్లిద్దరూ తమ ఇష్టానుసారం ఆశ్రమంలో ఉంటున్నారని ఇషా ఫౌండేషన్ చెబుతోంది. ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు (అక్టోబర్ 3) దీనిపై విచారణ జరిపింది. పోలీసులు ఆశ్రమంలోకి ప్రవేశించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. మద్రాసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తనకు బదిలీ చేసింది. స్టేటస్ రిపోర్ట్‌ను తనకు సమర్పించాలని పోలీసులను కోరింది. ఈ కేసు తదుపరి విచారణ అక్టోబర్ 18న జరగనుంది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా, ఆశ్రమంలో పోలీసుల ఉనికిపై కోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. మొదటి విషయమేమిటంటే.. ఇలా క్యాంపస్‌లోకి పోలీసు బలగాలను అనుమతించలేమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఒక జ్యుడీషియల్ ఆఫీసర్ వెళ్లి అమ్మాయిలిద్దరినీ విచారించాలని సూచిచారు. విచారణ సమయంలో, ఇద్దరు అక్కాచెల్లెళ్లలో ఒకరు ఆన్‌లైన్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. తన ఇష్టానుసారం ఆశ్రమంలో జీవిస్తున్నానని ఆమె పునరుద్ఘాటించారు. గత ఎనిమిదేళ్లుగా తన తండ్రి తనను వేధిస్తున్నాడని ఆరోపించింది.ఇషా ఫౌండేషన్‌కు సంబంధించిన అన్ని క్రిమినల్ కేసులను తమిళనాడు పోలీసులు దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని సెప్టెంబర్ 30న మద్రాస్ హైకోర్టు గతంలో పేర్కొంది. దీని తరువాత, అక్టోబర్ 1న, ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి పోలీసులు ఆశ్రమానికి చేరుకున్నారు. కోయంబత్తూరు రూరల్ పోలీసులు మంగళవారం నాడు 150 మంది సిబ్బందితో ఇషా ఫౌండేషన్‌కు చెందిన ఆశ్రమంలోకి వెళ్లి విచారణ చేపట్టారు. ఫౌండేషన్‌పై నమోదైన అన్ని క్రిమినల్ కేసులపై నివేదికను కోరిన మద్రాస్ హైకోర్టు విచారణకు ఆదేశించిన ఒక రోజు తర్వాత సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

# నిరుపేద విద్యార్థికి అండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి..

## కడియం ఫౌండేషన్ ద్వారా మెడికల్ విద్యార్థికి ఆర్థిక సహాయం...

నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్): ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన చిట్యాల నితిన్ మహబూబాబాద్ లోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. ఆర్థిక స్తోమత సరిగా లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజును మెడికల్ విద్యార్థి చిట్యాల నితిన్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు పేద ప్రజలకు సేవ చేయాలని సూచించారు. దింతో తన పరిస్థితిని అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కడియం



శ్రీహరి గారికి, కడియం ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి సహకరించాలి..

## ఎమ్మెల్యే గాంధీని కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ (శేరిలింగంపల్లి న్యూస్) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై గురువారం ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కి సహకరించాలని, డివిజన్ లో నెలకొన్న పలు సమస్యాలను పరిష్కరించాలని, అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని, డివిజన్ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని,అదేవిధంగా మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే గాంధీని వినతి పత్రం ద్వారా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.. దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, త్వరలోనే డివిజన్ లో పర్యటిస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి,కోశాధికారి దొర బాబు, సీనియర్ నాయకులు శేఖర్ , ప్రసాద్,సుమన్,ప్రకాశ్,రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎస్ఐ ఎం.ఐలయ్య

నమస్తే హైదరాబాద్, (నాగారం): మండల కేంద్రంలో గురువారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా
ఎస్ఐ అవిలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా





పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, పాఠశాలలో , కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని అదే సమయంలో సైబర్ మోసగాళ్ళ మోసాలకు గురి కావద్దు అని బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని,మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని అన్నారు.సైబర్ మోసాలకు గురైనట్లయితే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులకు గురైతే 100 కు సమాచారం ఇవ్వాలని తెలియచేశారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్ హోంగార్డ్ లింగయ్య, వీరు నాయక్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ,చారి, నాగార్జున ప్రజలు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి




పీర్జాదిగూడ అక్టోబర్ 3 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పీర్జాదిగూడ, అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కోర్టు మరియు ఫెడరేషన్ అసోసియేషన్ వారు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి (రవి బల్మెల). అడ్వకేట్ల పైన జరుగుతున్న దాడులను ఖండిస్తూ చేస్తున్న ఈ రిలే నిరాహార దీక్షకు తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని శ్రీధర్ రెడ్డి అన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వచ్చేవరకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నమస్తే హైదరాబాద్ (తొర్రూరు ): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో గురువారం కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఏర్పాటుచేసిన వేదిక ఒకసారిగా కూలడంతో ఝాన్సీ రెడ్డి కాలు విరగడంతో బలమైన గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులో గల హైదర్ గూడ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డిని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి ఝాన్సీ రెడ్డిని పరామర్శించారు. ప్రమాద వివరాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డిని పరామర్శించేందుకు పాలకుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు ఝాన్సీ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని శ్రీనివాసరెడ్డి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డిని తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య. కమిషన్ సభ్యులు బండా సుధీర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య. పిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్, కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ మొగుళ్ళ అశోక్ గౌడ్, బొబ్బల రమణారెడ్డి. రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తిరుపతిరెడ్డి, తొరూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, గంజి ప్రసాద్ రెడ్డి, దేశగాని నాగరాజు, మేకల కుమార్, సుంచు సంతోష్, లతోపాటు నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి ఝాన్సీ రెడ్డిని పరామర్శించారు.

# బోడుప్పల్ కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు ఇవ్వండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బోడుప్పల్ మేయర్ వినతి



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) : బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరారు. ఈ మేరకు గురువారం నాడు ముఖ్యమంత్రి నివాసంలో శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి,టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డిలతో కలిసి బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కావాల్సిన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో ప్రధాన సమస్యలైన ఎస్ఎన్డిపీ ప్రాజెక్టును పూర్తి చేసి ముంపు ప్రాంతాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దళితులకు చెందిన అసైండ్ భూములకు పరిష్కారం చూపి వారికి న్యాయం చేసేలా చొరవ చూపాలని కోరినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా బోడుప్పల్ పది వేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపి అక్కడి ప్రజలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఇమ్మాన్యుయల్ రాజు





నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్ ):ధర్మసాగర్ మండలంలోని పీచర గ్రామానికి చెందిన పీచర గ్రామ 7వ బూత్ కన్వీనర్ సంపత్ తండ్రి ఐలయ్య ఇటీవల మరణించగా వారి మృతికి ప్రఘడ సానుభూతి తెలియచేస్తూ కుటుంబానికి సింగాపురం ఇమాన్యుయల్ రాజు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్ది నాగేశ్ కుమారుని కాలు ప్రమాద వశాత్తు విరగగా వారిని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామశాఖల అధ్యక్షులు,యువజన నాయకులు,ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు ...

# పేదల కు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతనే కూల్చివేతలు చేపట్టాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శేషగిరిరావు



పీర్జాదిగూడ, (నమస్తే హైదరాబాద్ ) : మూసి సుందరీకరణ, హైడ్రా లో భాగంగా ఇండ్లు కోల్పోతున్న పేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ. మార్గాలను చూపించిన తర్వాతనే వారి ఇండను కూల్చివేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శేషగిరిరావు డిమాండ్ చేశారు. బాధితులకు పరీవాహక ప్రాంతంలో ఇండ్లు కోల్పోతున్న పేదలను గుర్తించి వారికి భరోసా నింపాల్సిన అవసరం ఉందని అన్నారు. బుధవారం ఆయన క్విక్ టుడేతో మాట్లాడుతూ.. ఇప్పుడున్న స్థాయి కన్నా వారికి మెరుగైన సౌకర్యాలతో కల్పించినప్పుడే వారు స్వచ్ఛందంగా వెళ్లడానికి ఇష్టపడతారని తెలిపారు. చెరువులు, కుంటల పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా అభినందనీయమే అయినప్పటికీ పేదలకు మాత్రం అన్యాయం చేయొద్దని అన్నారు. వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం పైనే ఉందని ఆయన తెలిపారు. పేదలు ఎంతో కాలంగా కష్టపడి రూపాయి రూపాయి పోగుచేసుకొని వారి సొంతింటి కలను నెరవేర్చుకుంటే ఇప్పుడు ఉన్నట్టుండి ఒక్కసారిగా వారి ఇళ్లు ఖాళీ చేయాలని, లేదంటే కూల్చివేస్తామని బెదిరించడం సబబు కాదని తెలిపారు. ఇలాగైతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, పేదలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని అని అన్నారు. ఇప్పటికైనా నిజమైన పేదలను గుర్తించి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపైన ఉందని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ తలపెట్టిన రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలి


## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఎమ్మెల్యే హరీష్ రావు




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగలదయాకర్ గౌడ్ మాట్లాడుతూ, ఈరోజు తొర్రూర్ పట్టణ కేంద్రంలో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి నిబంధనలు సాకుగా చూపిచవద్దు అని రైతులకు న్యాయం చేయాలని ఈరోజు తలపెట్టిన రైతు ధర్నాకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు.హరీష్ రావు ,మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతున్న సందర్భంగా ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ,జిల్లా నాయకులు పల్లాసుందర్ రాం రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ.మల్లేశం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి,మాజీ ఎంపీపీ కొల్లూరి.సోమయ్య,సీనియర్ నాయకులు ఆలకుంట్ల. యాదగిరి,ఇనుముల.రంగయ్య,గోడిశాల.భిక్ష పతి,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బానోత్.నవీన్ నాయక్,చింత.నరేందర్,కునుసోత్.మధుకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మందు తాగితే టికెట్ కట్..ఎమ్మెల్యే కార్యకర్తలతో ప్రతిజ్ఞ





నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు ఆదేశాలను ఆ నియోజకవర్గ కాంగ్రెస్ నాయక్నులు, కీలక నేతలు కార్యకర్తలు తూచ తప్పకుండా పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. సమాజం బాగుండాలంటే ముందు మనం బాగుండాలి.. మన కుటుంబం బాగుండాలని ఎమ్మెల్యే ఇచ్చిన మద్యపాన నిషేదానికి అంతా ఒక్కటై ముందుకు అడుగేశారు. చేయి చేయి కలిపిన హస్తం నేతలు.. ఇన్నాళ్లు సరదాకో అత్యవసరానికో చేసిన మద్యపానాన్ని పెద్దాయనకు ఇచ్చిన మాట ప్రకారం వదిలేస్తున్నామని.. ఏడాది పాటి మందు జోలికి వెళ్లమని ప్రతిజ్ఞ చేశారు.మంచిర్యాల జిల్లా దండెపల్లి మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు.. తన నియోజక వర్గంలో యువత పెద్ద ఎత్తున మత్తుకు బానిసవుతున్నారని గుర్తించి.. క్రైమ్ రేటు పెరగడానికి.. సమాజం పాడవటానికి మందే కారణమని.. మద్యం మత్తులో క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటూ నిండు జీవితాన్ని బలి తీసుకుంటున్నారని.. మత్తు మజాలో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని.. ఇవన్నీ తగ్గాలంటే మద్యం మానేయాలని పిలుపునిచ్చారు. సభ వేదిక సాక్షిగా నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. నేటి నుంచి ఏడాది పాటు మందు ముట్టమని మద్యం జోలికి వెళ్ళమని వ్యసనాలు మానేస్తామని మాటిస్తున్నామంటూ ప్రతిజ్ఞ చేయించారు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏకంగా 3000 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు యువత ఈ ప్రతిజ్ఞ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ప్రతిజ్ఞ తోనే ఆగిపోలేదు ఎమ్మెల్యే.. తన క్యాడర్ ఇచ్చిన మాట తప్పితే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ కట్ చేస్తానని.. భవిష్యత్‌లో ఉన్నత పదవుల ఆశలు వదులుకోవాల్సిందేనని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. కఠినంగా ఉంటే సమాజంలో మార్పు వస్తుందని.. అందుకు మంచిర్యాల నియోజకవర్గం నుండే బాటలు పడాలని కోరారు. యువత చెడు మార్గాన్ని వదలాలని.. వ్యసనాల జోలికి వెళ్లకుండా చూసే బాధ్యత తనదేనని మాటిచ్చారు. చూడాలి మరీ పెద్దాయనకు ఇచ్చిన మాట ప్రకారం మంచిర్యాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మందుకు ఎంత వరకు దూరమవుతారో లేదో అని..

# సెల్ ఫోన్ రిపేరింగ్ లో నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ.

నమస్తే హైదరాబాద్ : గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులకు సెల్ ఫోన్ లో ఉచిత శిక్షణ తరగతులు ఈనెల 14 నుండి నవంబర్ 12 వరకు ఉంటాయని ఏపీఎం నాగరాజు తెలిపారు. స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో శిక్షణ తరగతులు ఉంటాయని, 18 సంవత్సరాల నుండి 45 ఏళ్ల లోపు యువకులు అర్హులని శిక్షణ సమయంలో ఉచిత భోజనం, ఉచిత వసతి, ఉచిత సెల్ ఫోన్ రిపేర్ టోల్ కిట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల యువకులు ఈనెల 12వ తేదీలోపు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, టెన్త్ మేమో, నాలుగు పాస్పోర్ట్ ఫోటోలు. బ్యాంక్ అకౌంట్ తో 9490103390,9490129839, నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# సినిమా



## టాలీవుడ్ నటుడు మోహన్ రాజ్ కన్నుమూత..



సౌత్ ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. టాలీవుడ్ ప్రముఖ నటుడు మోహన్‌రాజ్ కన్నుమూశారు. గురువారం మూడు గంటలకు కుమంకుళంలోని తన ఇంట్లో తుదిశ్వాస విడిచినట్లు సమాచారం. ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం భాషలలో మొత్తం 300 కంటే ఎక్కువ చిత్రాలలో నటించారు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఈరోజు సాయంత్రం మూడు గంటల సమయంలో కన్నుమూశారు. 1988లో మూడో మురా సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. మోహన్ రాజ్ కు భార్య ఉష. జైష్మా, కావ్య అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు పవర్ ఫుల్ విలన్ నటుడు మోహన్ రాజ్ . తెలుగులో లారీ డ్రైవర్, చినరాయుడు, రౌడీ రౌడీ ఇన్స్పెక్టర్, అసెంబ్లీ రౌడీ, శివయ్య, సమరసింహారెడ్డి, నరసింహరాయుడు చిత్రాల్లో పవర్ ఫుల్ విలన్ గా కనిపించారు. మెగాస్టార్ చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, రాజశేఖర్ వంటి స్టార్ హీరోలకు ప్రతినాయకుడిగా కనిపించారు.తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషలలో అనేక చిత్రాల్లో నటించిన మోహన్ రాజ్ కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. కొన్నాళ్లుగా ఆయన మధురైలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ లో అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రాడ్యుయేషన్ తర్వాత ఆర్మీలో పనిచేసిన ఆయన ఆ తర్వాత కేరళ పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేశారు. ఆ తర్వాత మళ్లీ సెంట్రల్ సర్వీస్ లోకి వెళ్లి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ లో ఉద్యోగం సంపాదించి అసిస్టెంట్ కమిషనల్ హోదాలో కొనసాగుతున్నారు. కొన్నాళ్లుగా పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్న మోహన్ రాజ్ గురువారం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసిన మోహన్ రాజ్ పదవీ విరమణ తర్వాత కుటుంబంతో కలిసి చెన్నైలో నివసిస్తున్నారు. ఆయుర్వేద చికిత్స కోసం చెన్నై నుంచి ఏడాది క్రితం తిరువనంతపురం వచ్చాడు. ఆయన చివరిసారిగా నరసింహనాయుడు సినిమాలో నటించారు.



## పిచ్చి ఆకుల్లానే ఉంటాయి.. కానీ, పవర్‌ఫుల్..



బొప్పాయి పండులో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే బొప్పాయిని తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తుంటారు. ముఖ్యంగా బొప్పాయి పండు జీర్ణ ఆరోగ్యానికి ప్రసిద్ధి చెందింది.. బొప్పాయి పండుతోపాటు ఆకులు కూడా ఆరోగ్యానికి చాలామంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకులలో వివిధ ఆరోగ్య సమస్యలతో పోరాడటానికి సహాయపడే అనేక ప్రయోజనకరమైన పోషకాలు కూడా ఉన్నాయని మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ విషయాలను తెలుసుకోండి..ఇటీవలి కాలంలో, బొప్పాయి ఆకు నీరు లేదా దాని రసం దాని అద్భుతమైన ఆరోగ్య లక్షణాల కారణంగా బాగా ప్రాచుర్యం పొందింది. బొప్పాయి ఆకు రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బొప్పాయి ఆకు రసం ఆరోగ్యానికి వరమని.. వారానికి 3 సార్లు త్రాగడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయని పేర్కొంటున్నారు. అవేంటో తెలుసుకోండి..

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

బొప్పాయి ఆకు రసం మలబద్ధకం, ఉబ్బరం లేదా ప్రకోప ప్రేగు సిండ్రోమ్ (%×దీూ%) వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతున్న వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది, మంటను తగ్గిస్తుంది. ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతుంది.డెంగ్యూ చికిత్సలో సహాయం..

డెంగ్యూ జ్వరంతో పోరాడడంలో బొప్పాయి ఆకు నీరు చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ఇది ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇది డెంగ్యూ బారిన పడిన వ్యక్తులలో వేగంగా పడిపోతుంది. బొప్పాయి ఆకు రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుందని తేలింది. డెంగ్యూ చికిత్సలో ఇది సహజమైన.. సురక్షితమైన ఎంపిక.

శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్..

బొప్పాయి ఆకులలో విటమిన్-సి, విటమిన్-ఇ, అనేక ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి కాపాడతాయి. కణాల నష్టాన్ని నివారిస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

వాపును తగ్గిస్తుంది

బొప్పాయి ఆకుల్లో ఉండే ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పి లేదా ఇతర తాపజనక సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది..

బొప్పాయి ఆకులలో ఉండే ఎసిటోజెనిన్లు కాలేయాన్ని మురికి నుంచి కాపాడతాయి. దాని పని సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది.

ఎంత పరిమాణంలో వినియోగించాలి?..

ప్రతి వ్యక్తి వారి పరిస్థితిని బట్టి వారానికి మూడు సార్లు ఒక కప్పు బొప్పాయి ఆకుల రసాన్ని తాగాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. దాని వినియోగాన్ని ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించండి.. తద్వారా మీరు తగిన పరిమాణంలో తీసుకోవచ్చు..

## ఈ లుక్ కోసం లక్షలు పోసినా తప్పులేదంతే..



భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతుంది. పెరుగుతున్న పెట్రోల్ ధరలకు ప్రత్యామ్నాయంగా ఈవీ వాహనాలు ప్రజలు ఇష్టపడుతుండడంతో టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు మార్కెట్‌లో తమ మోడల్ ఈవీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ ప్రీమియం వాహనాల తయారీ కంపెనీ బీఎండబ్ల్యూ సరికొత్త ఈవీను అందుబాటులోకి తీసుకుని వస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. బీఎండబ్ల్యూ సీఈ 02 ఎలక్ట్రిక్ స్కూటర్ భారతదేశంలో రూ. 4.5 లక్షలకు ధరతో విడుదల చేస్తుందని పేర్కొంటున్నారు. బీఎండబ్ల్యూ సీఈ 02 స్కూటర్ భారతదేశంలో బీఎండబ్ల్యూకు సంబంధించిన రెండో స్కూటర్‌గా ఉండనుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంత రైడర్లను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ స్కూటర్ లుక్ అందరినీ ఆకర్షిస్తుంది. ఈ నేపథ్యంలో బీఎండబ్ల్యూ సీఈ-02 స్కూటర్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.బీఎండబ్ల్యూ సీఈ 02 ఎయిర్-కూల్డ్ సింక్రోనస్ మోటార్ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్కూటర్ 3.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ స్కూటర్ 108 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. నగరంలో పనితీరు విషయానికొస్తే ఈ స్కూటర్ 3 సెకన్లలో 50 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని బీఎండబ్ల్యూ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ స్కూటర్ గరిష్ట వేగం 95 కిలోమీటర్లుగా ఉంది. అలాగే ఈ స్కూటర్ ప్రామాణిక 0.9 కేడబ్ల్యూ ఛార్జర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు బ్యాటరీ ప్యాక్‌ను ఛార్జ్ చేయడానికి 5 గంటల 12 నిమిషాలు పడుతుంది. అయితే 1.5 కేడబ్ల్యూ యూనిట్ 3 గంటల 30 నిమిషాల్లో ఛార్జ్ అవుతుంది. అయితే ఈవీ స్కూటర్ మినిమలిస్టిక్ లుక్ అందరినీ విపరీతంగా ఆకర్షిస్తుంది. బీఎండబ్ల్యూ సీఈ 02 ఈవీ స్కూటర్ చుట్టూ ఎలాంటి బాడీ ప్యానెల్‌లు లేవు. అలాగే స్కూటర్ మోటారు, బ్యాటరీ ప్యాక్ చుట్టూ నిర్మించినట్లు కనిపిస్తోంది. బీఎండబ్ల్యూ సీఈ 02 రెండు రంగులలో అందుబాటులో ఉంటుంది. కాస్మిక్ బ్లాక్, కాస్మిక్ బ్లాక్ 2 రంగుల్లో కొనుగోలు సిద్ధంగా ఉంది. సీఈ 02 స్కూటర్‌లో డబుల్-లూప్ స్టీల్ ఫ్రేమ్‌ను ఆకట్టుకుంటుంది. ఎల్ఈడీ ఇల్యూమినేషన్, యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్, రెండు రైడ్ మోడ్‌లు %-% ఫ్లో, సర్ఫ్, సింగిల్-ఛానల్ ఏబీఎస్, స్టెబిలిటీ కంట్రోల్, రివర్స్ మోడ్, కీలెస్ ఆపరేషన్, యాంటీ-థెఫ్ట్ అలారం వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి. ఆటోమేటిక్ స్టెబిలిటీ కంట్రోల్, రికపరేషన్ స్టెబిలిటీ కంట్రోల్‌తో వచ్చే ఈ స్కూటర్ మోటోరాడ్ డీలర్‌షిప్స్ వద్ద బుకింగ్ చేసుకునే సదుపాయం ఉంది. అలాగే మరికొద్ది రోజుల్లో ఈ స్కూటర్ డెలివరీలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## ఆర్సీబీకి కెప్టెన్‌గా రోహిత్.. మాజీ క్రికెటర్ సలహా

ఇటీవలే కాన్పూర్‌లో రెండో బంగ్లాదేశ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా అసాధారణ ప్రతిభ కనబరించింది. దీనికి క్రెడిట్ కెప్టెన్ రోహిత్ శర్మకి ఇవ్వాలి. జట్టును హిట్‌మ్యాన్ దూకుడుగా నడిపించాడు. కాగా రోహిత్ శర్మ 2025 ఐపీఎల్‌లో కెప్టెన్‌గా మాత్రమే ఆడాలని టీమిండియా మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఆయన పలు సంచలన సూచనలు చేశారు. రోహిత్‌ను ఆర్సీబీ తీసుకోవాలని సూచించాడు. అతన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తీసుకొని తమ కెప్టెన్‌గా ఆయను నియమించాలని సూచించాడు.ఈ హిట్‌మ్యాన్ ముంబై తరుపున 2011 నుంచి ఆడుతున్నాడు. 2013లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 5 సార్లు ట్రోఫీని అందించాడు. 2024లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్థిక్ పాండ్యను తీసుకొని ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా అతనికి పగ్గాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే అనూహ్యంగా గత ఐపీఎల్ సీజన్‌లో ముంబయి ఘోర పరాభవం చవిచూసింది. త్వరలో 2025 ఐపీఎల్ కొత్త సీజన్ వేలం జరగనుంది. ఈ వేలంలో ఆర్సీబీ మెనేజ్‌మెంట్ రోహిత్‌ను సొంతం చేసుకోవాలని మహ్మద్ కైఫ్ సలహా ఇచ్చాడు. రోహిత్ గ్రేట్ కెప్టెన్ అని, కావున హిట్‌మ్యాన్ ఐపీఎల్‌లో సారిథిగా అడాలని కైఫ్ సూచించాడు. అతడి సారథ్యంలో భారత్‌కు టీ20 వర్డల్ కప్ లభించినట్లు గుర్తు చేశాడు. అలాంటి రోహిత్‌కి వివిధ జట్ల నుంచి ఆఫర్లు వస్తాయనే విషయం అందరికీ తెలుసు అని, అతన్ని పలు ఫ్రాంఛైజీలు తమ జట్లులోకి కోరుతున్నట్లు తమకు తెలుస్తుందన్నారు. కానీ ఆర్సీబీ ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏదో విధంగా రోహిత్‌ను కాన్విన్స్ చేసి పగ్గాలు అప్పగించాలని పేర్కొన్నారు. రోహిత్ భారీగా స్కోర్ చేయకపోవచ్చు కానీ అతనికి టీమ్‌ను గొప్ప నడిపించగలడని తెలిపారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..